సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం । 9 । మే । 2023



సేవకు ప్రతిరూపం రెడ్‌క్రాస్

రెడ్‌క్రాస్ సంస్థ సేవకు ప్రతి రూపమని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ కోశాధికారి సురేష్ కుమార్ జైన్ అన్నారు. నెల్లూరులో రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. 8లో



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.63,010
22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,659
3 శాతం జీఎస్టీతో	రూ.5,829
నవర (8 గ్రా)	రూ.46,632

గరిష్టం/కనిష్టం
37.8 /28.4

వాతావరణం

సోమవారం గాలిలో 57 శాతం తేమ ఉంది. మంగళవారం ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఉక్కపోత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

రెండో పంటకు సమృద్ధిగా నీరు

- నాలుగేళ్లుగా నాన్ డెల్టాకు జలసిరి
- ఉత్తర, దక్షిణ, కావలి కాలువకు 7.5 టీఎంసీల సోమశిల జలాలు
- ఈ ఏడాది వేల ఎకరాలకు సాగునీరు
- మెట్ట రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం

నాడు

జిల్లాలో రెండు పంటలకు సాగునీరందక అనేకమంది రైతులు అల్లాడిపోయారు. వ్యవసాయాన్ని వదిలేసిన పరిస్థితులున్నాయి.

నేడు

నాలుగు సంవత్సరాల నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. జలాశయాల్లోకి వరద నీరు చేరుతోంది. పంటలు పండించేందుకు సాగునీటి సమస్య లేదు. రెండో పంటకు పుష్కలంగా నీరందిస్తున్నారు.

నాలుగేళ్లుగా నీటి విడుదల ఇలా..

సంవత్సరం	ఉత్తరకాలువ పరిధిలో ఎకరాలు	విడుదలైన నీరు (టీఎంసీల్లో)	దక్షిణకాలువ పరిధిలో ఎకరాలు	విడుదలైన నీరు (టీఎంసీల్లో)	కావలి కాలువ పరిధిలో ఎకరాలు	విడుదలైన నీరు (టీఎంసీల్లో)
2020 ఏప్రిల్	17,420	1.940	10,080	1.120	40,000	4.440
2021 ఏప్రిల్	11120	1.2	32,000	3.535	75,000	8.285
2022 ఏప్రిల్	5,500	0.610	50,000	5.56	-	-
2023 మే (ప్రస్తుతం)	25,000	2.810	20,000	2.250	30,000	3.370

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ధాన్యపు సిరిగా, అన్నపూర్ణగా సింహపురి ప్రసిద్ధి చెందింది. నాలుగు సంవత్సరాల క్రితం ప్రకృతి పగబట్టి జిల్లాలోని కొంత భాగాన్ని కరువుసీమగా మార్చింది. మెట్టలోనే సోమశిల జలాశయం ఉన్నా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని రెండు పంటలకు సరిపడా నీరందలేదు. డెల్టాకు ప్రతి ఏటా రెండో పంటకు నీరందిస్తున్నా నాన్ డెల్టాకు మాత్రం మొండిచెయ్యి ఎదురయ్యేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారింది. ప్రతి ఏటా ప్రకృతి అనుకూలిస్తూ వర్షాలు పుష్కలంగా కురుస్తున్నాయి. ఫలితంగా డెల్టాతోపాటు నాన్ డెల్టాలో కూడా రెండో పంటకు పుష్కలంగా సాగునీరందుతోంది. మున్నెన్నడూ లేనివిధంగా నాన్‌డెల్టాలో రెండో పంటకు నీరు ఇస్తుండడంతో రైతులు వరితోపాటు ఆరుతడి పంటల సాగుకు శ్రీకారం చుట్టారు.

నాన్ డెల్టాలో..

సోమశిల జలాశయం పరిధిలో ఐదు దశాబ్దాలుగా కొడవలూరు, విడవలూరు, బుచ్చి, సంగం, కోవూరు, అల్లూరు, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండలాల్లోని ఆయకట్టుకు సంబంధించి రెండో పంట సాగుకు నీరు కేటాయించేవారు. అయితే చేసినా చివరి ఆయకట్టు వరకు నీరు చేరకపోవడంతో పంట నిలువునా ఎండిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. రైతు కష్టాలకు చెక్ పెట్టేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రెండో పంటకు డెల్టాతోపాటు నాన్ డెల్టాకు సాగునీరు అందిస్తోంది. వరుసగా నాలుగేళ్లుగా సోమశిల జలాలను ఉత్తరకాలువ పరిధిలో ఆయకట్టుకు 25 వేల నుంచి 30 వేలకు రెండో పంటకు నీరు ఇస్తున్నారు.




ఉత్తరకాలువలో ప్రవహిస్తున్న నీరు

ప్రతి రైతు ఇంటా పండగే

సోమశిల జలాశయం నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటి నుంచి నాన్ డెల్టా పరిధిలో రెండో పంటకు సాగునీరు కేటాయింపుల్లేవు. రైతులు ఒక పంటతోనే సరిపెట్టుకునేవారు. మెట్ట భూముల్లో మాత్రం వర్షాధార పంటలనే సాగు చేసేవారు. ఒకవేళ ప్రకృతి అనుకూలించకపోతే పంటలు నష్టపోయి ఆర్థికంగా చితికిపోయేవారు. డెల్టాలో మాత్రం రెండు పంటలు పండుతుండడంతో రైతాంగానికి ఆర్థిక వెసులుబాటు ఉండేది. కానీ నాన్ డెల్టాలో మాత్రం రెండో పంటకు నోచుకోక వలసలు వెళ్లేవారు. అయితే నేడు ఆ పరిస్థితులు లేవు. ఈ సీజన్‌లో నాన్‌డెల్టాలో రెండో పంటకు సోమశిల జలాలు సరఫరా చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరితోపాటు ఆరుతడి పంటలు సాగు చేసుకునేందుకు సిద్ధమయ్యారు.

ఇక్కడ కూడా..

సోమశిల ఉత్తరకాలువ పరిధిలో అనంతసాగరం, ఆత్మకూరు, మర్రిపాడు, ఏఎస్‌పేట తదితర మండలాల్లో రెండో పంట కోసం సాగునీరు అందిస్తుండడంతో ఆయా ప్రాంతాల్లోని మెట్ట భూములు కోనసీమను తలపిస్తున్నాయి. 25 వేల ఎకరాలకు 2.810 టీఎంసీల సాగునీరు అందించేలా నిర్ణయం తీసుకున్నారు. దక్షిణకాలువ సుమారు 74 కిలోమీటర్ల పొడవుతో ఉంటుంది. కలువాయి, చేజర్ల, పొదలకూరు మండలాల్లో 20 వేల ఎకరాల్లో పంటల సాగుకు 2.25 టీఎంసీల నీటిని అందించనున్నారు. గతంలో మొదటి పంటకే రైతులు ఆందోళన చెందేవారు. వరుసగా నాలుగేళ్లుగా రెండో పంటకు కూడా నీరు అందిస్తుండడంతో ఆయా మండలాల రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. సంగం బ్యారేజీ నుంచి కావలి రిజర్వాయర్‌కు తాగునీరు అందించే సంకల్పంతో ఏర్పాటు చేసిన కావలి కాలువకు సోమశిల నుంచి పుష్కలంగా నీరు అందిస్తుండడంతో ఆయా ప్రాంతాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా నాలుగోసారి సంగం, కలిగిరి, జలదంకి, కావలి మండలాల్లో 30 వేల ఎకరాలకు సుమారు 3.37 టీఎంసీల సోమశిల జలాలను అందించేలా జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో నిర్ణయించారు.



సోమశిల జలాశయంలో నీటి నిల్వ (ఫైల్)

నాలుగోసారి రెండో పంటకు నీరు



సోమశిల జలాశయం నుంచి నాన్ డెల్టా పరిధిలోని ఉత్తర, దక్షిణ, కావలి కాలువలకు వరుసగా నాలుగోసారి సాగునీరు అందించడం శుభపరిణామం. పైతట్టు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల సోమశిలకు పుష్కలంగా నీరు లభ్యత కావడం ఆనందదాయకం. దీంతో నాన్ డెల్టా పరిధిలో రెండో పంటకు సైతం సాగునీరు అందిస్తున్నాం. – **బసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఎస్‌ఈ, సోమశిల జలాశయం**

ఆనందదాయకం



ఉత్తరకాలువ పరిధిలో నాలుగేళ్లుగా సోమశిల జలాలతో పంటలు పండించుకుంటున్నాం. గతంలో ఖరీఫ్ సాగుకే కాలువ పరిధిలో సాగునీరు ప్రశ్నార్థకంగా ఉండేది. నేడు ఉత్తరకాలువ పరిధిలో రెండో పంటను సైతం పండించుకోవడం ఆనందదాయకం.
– **పాలపాటి నాగార్జునరెడ్డి, రైతు, రేవూరు**

అధిక దిగుబడులు



సోమశిల ఉత్తరకాలువ పరిధిలో గతంలో ఒక పంటే పండించుకునేవారం. రెండో పంటకు నీళ్లు లేక పొలాలు బీడు పెట్టుకునేవారం. నాలుగు సంవత్సరాలుగా రెండు పంటలు పండించుకుంటూ అధిక దిగుబడులు పొందుతున్నాం. – **పెయ్యల ఈశ్వరయ్య, రైతు, కమ్మవారిపల్లి**

న్యూస్‌రీల్

బంగారు పతకం అందుకున్న చంద్రశేఖర్‌రెడ్డి



గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు(అర్బన్): జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ తరఫున ప్రజలకు అత్యుత్తమ సేవలందించినందుకు జీవితకాల సభ్యుడు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గవర్నర్, రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో 2022–23 సంవత్సరానికి అవార్డుతోపాటు బంగారు పతకాన్ని చంద్రశేఖర్‌రెడ్డికి గవర్నర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఇదే సందర్భంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎకే ఫరీదా నెల్లూరు జిల్లా కమిటీ చేసిన సేవలను గవర్నర్‌కు వివరించారు.

టెన్నిస్‌బాల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న ద్వారకానాథ్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం రాష్ట్రస్థాయి తొమ్మిదో టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను సోమవారం ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపాలన్నారు. టెన్నిస్‌బాల్ క్రికెట్‌కు కూడా విశేషాదరణ ఉందన్నారు. జిల్లా అసోసియేషన్ రాష్ట్ర పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండురోజులపాటు జరిగే ఈ పోటీల్లో అన్ని జిల్లాల నుంచి బాలబాలికల జట్లు తలపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సెట్నల్ సీఈఓ పుల్లయ్య, డీఎస్ఏ చీఫ్ కోచ్ ఆర్‌కే యతిరాజ్, నిర్వాహక కార్యదర్శి పి.అజయ్‌కుమార్, కార్పొరేటర్ కామాక్షిదేవి, చలంచర్ల భాస్కర్ రెడ్డి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

నెల్లూరు(దర్గామిట్ట): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభిస్తారని కలెక్టర్ ఎం.హరినారాయణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్‌లో ఉన్న తిక్కన ప్రాంగణం నుంచి ఆ కార్యక్రమాన్ని వర్చువల్‌గా తిలకించేందుకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆదేశించారు.

రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నెల్లూరు(టౌన్): పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఈనెల 13వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ గంగాభవాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీ కౌంటింగ్‌కు సంబంధించి ఒక్కో సబ్జెక్టుకు రూ.500, రీ వెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్టుకు సంబంధించి రూ.1,000 చెల్లించాలన్నారు.

వచ్చేనెల 11న ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశపరీక్ష

నెల్లూరు(టౌన్): జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాల కోసం వచ్చేనెల 11వ తేదీన ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు డీఈఓ గంగాభవాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 11 మోడల్ స్కూళ్లలో పరీక్ష ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈనెల 25వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు నెల్లూరులోని విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో సోమవారం సాయంత్రానికి 48.878 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 183 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. కాగా పెన్నార్ డెల్టాకు 2,450 క్యూసెక్కులు, ఉత్తర కాలువకు 350, దక్షిణ కాలువకు 50, కండలేరుకు 300 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయంలో నీటి మట్టం 96.110 మీటర్లు ఉంది.

'జగనన్నకు చెబుదాం' ద్వారా పేదలకు న్యాయం



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, చిత్రంలో నాయకులు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు: 'జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పేదలకు న్యాయం జరుగుతుంది. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలు నేరుగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం నుంచి వినూత్నంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సంక్షేమ పథకాలు, ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న వారు హెల్ప్‌లైన్ నంబర్ 1902కు ఫోన్ చేస్తే నేరుగా సీఎంతో మాట్లాడి విన్నవించుకునే అవకాశం ఉంటుందన్నారు. దేశంలో ఇలాంటి కార్యక్రమాలను రూపొందించిన రాష్ట్రం ఎక్కడా లేదన్నారు. సీఎం నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేరుగా సీఎం పేరుపైనే అర్జీలను సమర్పించేందుకు అవకాశం కల్పించడాన్ని పరిశీలిస్తే కార్యక్రమానికి ఎంతటి ప్రాధాన్యం ఉందో అర్థమవుతుందన్నారు. హెల్ప్‌లైన్ ద్వారా ఎవరైనా సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తే వెంటనే సంబంధిత అధికారి ద్వారా పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటారన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో పల్స్ సర్వే పేరుతో ప్రజలకు అన్యాయం చేశాడన్నారు. తమ ప్రభుత్వం పల్స్ సర్వేను పక్కన పెట్టి ఎడిట్ ఆప్షన్ ద్వారా అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీపీ సుబ్బరాయుడు, సర్పంచ్ ప్రత్యూష, ఉప సర్పంచ్ కరిపరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ యూత్ సెక్రటరీ పి.అశోక్‌కుమార్‌రెడ్డి, నాయకులు బొడ్డు మాలకొండారెడ్డి, కె.రమణారెడ్డి, పుచ్చా చెంచుకృష్ణారెడ్డి, గుడి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరుకు త్వరలో రింగురోడ్డు



మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎంపీ ఆదాల

- నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: నెల్లూరు నగరానికి త్వరలో రింగురోడ్డు నిర్మాణం జరుగుతుందని నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరులోని తన నివాసంలో సోమవారం ఆయన నుడా అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెల్లూరు నగరానికి శివారులో ఏ విధంగా రింగురోడ్డు వస్తే బాగుంటుందో చర్చించారు. ప్రజల రాకపోకలకు అనువుగా ఉండే విధంగా, గ్రామీణ పేదలకు అన్యాయం జరగకుండా ఏర్పాటు చేయాలని ఎంపీ తన నిర్ణయాన్ని వెల్లడించారు. ఇందుకుగాను మ్యాప్‌ను నుడా అధికారులు ఎంపీకి చూపించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇప్పటికే రింగురోడ్డు నిర్మాణానికి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఈ విషయంలో ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు. డీపీఆర్ సిద్ధమైన తర్వాత పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. సమీక్షలో నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

129 వలంటీర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నెల్లూరు(పొగతోట): జిల్లాలో ఖాళీగా ఉన్న 129 గ్రామ వలంటీర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ ఎం.హరినారాయణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలపారు. ఈనెల 9 నుంచి 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. 17, 18 తేదీల్లో వాటి పరిశీలన, ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారికి ఈనెల 19వ తేదీన పోస్టింగ్‌లు ఇస్తామని తెలిపారు. వలంటీర్ల ఎంపిక ప్రక్రియ రూల్ ఆఫ్ రిజర్వేషన్ జరుగుతుందని తెలియజేశారు. పూర్తి వివరాల కోసం ఆయా మండలాల ఎంపీడీఓ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

రేపు పాలిసెట్

- 11 కేంద్రాల ఏర్పాటు
- విద్యార్థులు 2,503 మంది

నెల్లూరు(టౌన్): పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం కోసం పాలిసెట్–2023ను జిల్లా వ్యాప్తంగా ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమార్ తెలిపారు. నెల్లూరు దర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు డివిజన్‌లోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్, డీకేడబ్ల్యూ జూనియర్, డిగ్రీ, వీఆర్‌ఐపీఎస్, జగన్స్ డిగ్రీ కళాశాలలు, ఎస్‌ఆర్‌కే ఇంగ్లిష్ మీడియం స్కూల్, కావలిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పీబీఆర్ విశ్వోదయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆత్మకూరు డివిజన్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నలంద, ప్రగతి ఇంగ్లిష్ మీడియం స్కూల్స్‌లో ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,503 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. మంగళవారంలోపు హాల్‌టికెట్ పొందని వారు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించి తీసుకోవాలన్నారు.

పాటలు వింటూ.. తల ఆరబెట్టుకుంటుండగా..

- ఐదో అంతస్తు నుంచి పడి యువతి మృతి



శివాణి మృతదేహం

నెల్లూరు(క్రైమ్): ఓ యువతి ఐదో అంతస్తు బాల్కనీ గోడపై కూర్చొని మ్యూజిక్ వింటూ తల ఆరబెట్టుకుంటుండగా ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందింది. ఈ ఘటన నగరంలోని జయభారత్ హాస్పిటల్ సమీపంలో డీఆర్‌ఆర్ అపార్ట్‌మెంట్‌లో సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. డీఆర్‌ఆర్ అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తులో టి.సుబ్బరామ, కామాక్షి దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం. ఆయన అనిత థియేటర్ సమీపంలో స్పేర్ పార్ట్స్ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన రెండో కుమార్తె శివాణి (23) ఇటీవల నీట్ రాసింది. సోమవారం ఉదయం సుమారు 11.40 గంటల ప్రాంతంలో శివాణి తలస్నానం చేసి బాల్కనీ గోడపై కూర్చొని ఫోన్లో మ్యూజిక్ వింటూ తల ఆరబెట్టుకుంటుండగా ప్రమాదవశాత్తు ఆమె పైనుంచి కిందపడింది. వెంటనే అక్కడున్న వారు ఆమెను చికిత్సనిమిత్తం తొలుత జయభారత్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అపోలో హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో శివాణి మృతిచెందింది. ఈ మేరకు శివాణి తండ్రి చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సురేంద్రబాబు, ఎస్సై సైదులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించి ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

12న కావలికి ముఖ్యమంత్రి రాక

- పక్కాగా ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ హరినారాయణన్



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 12వ తేదీన కావలికి వస్తున్న నేపథ్యంలో పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. నెల్లూరులోని కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, జేసీ రోణంకి కూర్మనాథ్, అడిషనల్ ఎస్పీ హిమవతితో కలిసి సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుక్కల భూములను ప్రభుత్వం నిషేధిత జాబితా నుంచి తొలగించిందని, భూములకు సంబంధించిన పట్టాలను రైతులకు అందించేందుకు ముఖ్యమంత్రి కావలికి వస్తున్నారన్నారు. హెలీప్యాడ్, బహిరంగ సభ జరిగే ప్రదేశాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పర్యటనకు ఓవరాల్ ఇన్‌చార్జిగా జేసీని, హెలీప్యాడ్ ఇన్‌చార్జిగా ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారిని నియమించామన్నారు. బహిరంగసభ వేదికపై ఏర్పాట్లు చేయాలని నుడా వీసీ బాపిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మితకు చెప్పారు. గ్యాలరీలో ఉండే లబ్ధిదారులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని జెడ్పీ సీఈఓకి సూచించారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీఓల శీనానాయక్, మలోల, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు హాజరుకావాలి

సీఎం కావలి పర్యటనను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర మంత్రులు కావలిలో పర్యటిస్తారని, అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను సోమవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాల్లో సాయంత్రం మూడు గంటలకు ఏర్పాట్లను పరిశీలిస్తారని, అనంతరం జిల్లా అధికారులతో సమీక్షిస్తారని తెలియజేశారు.

24న కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ప్రారంభం

- దివ్యాంగుల కోసం గొలగమూడిలో ఏర్పాటు

వెంకటాచలం: మండలంలోని గొలగమూడిలో ఉన్న భగవాన్ వెంకయ్యస్వామి ఆశ్రమం వద్ద ఇటీవల నిర్మించిన వైద్యశాలలో దివ్యాంగుల కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ఈనెల 24వ తేదీన ప్రారంభిస్తారని ఆశ్రమ ఈఓ పి.బాలసుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహవీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ సహకారంతో తిరుపతిలోని టీటీడీ బర్డ్ హాస్పిటల్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ జగదీష్ సూచనలతో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అమర్చేందుకు ఆశ్రమం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. కృత్రిమ అవయవాలు అవసరమైన వారు 63054 18947 నంబర్‌లో సంప్రదించాలని తెలియజేశారు. అలాగే స్వర్గీయ అబ్దుల్ కలాం పేరు మీద ఇండియన్ టెక్నాలజీతో మోచేతి కింద భాగం ఎలక్ట్రికల్ హ్యాండ్ (కృత్రిమ అవయవం) తయారు చేశారన్నారు. 24వ తేదీన తయారుదారుల సాంకేతిక బృందం వచ్చి మోచేయి కింద భాగం తొలగించబడిన పేషెంట్లను పరిశీలించి తగిన సలహాలిస్తారని, అవసరమైన వారికి తక్కువ ధరతోనే కృత్రిమ అవయవాలను అందిస్తారన్నారు. ఆశ్రమం తరఫున చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అల్లోపతి, ఆయుర్వేద వైద్యం, ఫిజియోథెరపీ సేవలు ఉచితంగా అందిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

జొన్నవాడ బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన చైర్మన్, పాలక మండలి సభ్యులు

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి పోస్టర్‌ను సోమవారం ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని వసతులను కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఈఓ వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యులు నందకుమార్, సుప్రజ, పద్మ, విజయమ్మ, విమల, కామేశ్వరి, శివకుమార్, శశిశేఖర్‌శర్మ, అర్చకులు పాల్గొన్నారు.

హైస్కూల్ ప్లస్‌ల్లో బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(టౌన్): జిల్లాలోని హైస్కూల్ ప్లస్‌లో 2023-24 విద్యా సంవత్సరంలో బోధన చేసేందుకు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ గంగా భవాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టుల్లో బోధన చేసేందుకు ఆసక్తి గల స్కూల్ అసిస్టెంట్లు వారి దరఖాస్తులు, విద్యార్హత సర్టిఫికెట్లను ఈ నెల 9వ తేదీ లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. బేస్‌లైన్ టెస్ట్ ద్వారా ఎంపిక విధానం ఉంటుందని తెలిపారు. ప్లస్ టూ పాఠశాలల్లో ఇంటర్ బోధించే ఉపాధ్యాయులకు పాత సీనియారిటీనే కొనసాగిస్తామని తెలిపారు. హైస్కూల్ ప్లస్‌లో పనిచేసే ఉపాధ్యాయులకు ఒక వార్షిక ఇంక్రిమెంట్ అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II)

1వ అంతస్తు, డి.నం.3-4-1013/ఎ, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్, టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు: పేరు: టి.వీరభద్రరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, మొబైల్ నం.8688851234

సపోర్ట్ ఆఫీసర్: MA అలీమ్, చీఫ్ మేనేజర్, మొబైల్ నం.8309245464

చరాస్తి మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) మరియు 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) & 9(1)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చరాస్తి మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన చర మరియు స్థిరాస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** సెక్యూర్డ్ క్రెడిటార్‌అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినది, అది **26.05.2023**న **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికపై విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతకు/గ్యారంటార్లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రహీత & గ్యారంటార్ల పేరు: M/s.సౌభాగ్యలక్ష్మి రా & బాయిల్డ్ రైస్ మిల్, సర్వే నం. 226/2, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002, **1) శ్రీ వడ్డమూడి గోపాల్ నాయుడు, 2) శ్రీ వడ్డమూడి వెంకటేశ్వర రావు, 3) శ్రీమతి వడ్డమూడి సురేఖ, 4) శ్రీమతి వడ్డమూడి పూర్ణిమ,** క్ర.సం.1 నుండి 4 వారందరి నివాసం: డి.నం. 3-1241/1, నాగేంద్ర నగర్, శెట్టిగుంట రోడ్, నెల్లూరు, పిన్ నం. 524004, **5) శ్రీమతి మాదాల లావణ్య, 6) శ్రీమతి వడ్డమూడి ప్రవీణ,** క్ర.సం. 5 & 6 నివాసం: డి.నం. 25-2-360, న్యూ మిలటరీ కాలనీ, చర్చి ఎదురుగా, పొదలకూరు రోడ్, నెల్లూరు, పిన్ నం. 524004, **7) శ్రీమతి బొల్లినేని సునీత,** డి.నం. 3-124/1, నాగేంద్ర నగర్, నాగులపుట్ట, శెట్టిగుంట రోడ్ నెల్లూరు, పిన్ నం. 524002.

స్థిరాస్తుల షెడ్యూలు

ఆస్తి నం.1 : A. టైటిల్ డీడ్ నం.1497/2010 తేది: 31-03-2010 డాక్యుమెంట్ ప్రకారం M/s. సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ ఈ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ స్థలంలో ఎ.2.68 సెంట్లు లేదా 12971.2 చ.గ.ల విస్తీర్ణం కలిగి ఉండి సర్వే నం.లు 223/2C, 223/2B 228/2-1, 228/2, 218/2 లోని నవలాకుల గార్డెన్స్. సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్, **పశ్చిమం:** శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, **ఉత్తరం:** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి కృష్ణ సాయి రైస్ మిల్ ఆస్తి.
B. టైటిల్ డీడ్ నం.1499/2010 తేది: 31-03-2010 డాక్యుమెంట్ ప్రకారం M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్ పేరున గల సర్వే నం.లు 228/2, సర్వే నం. 228/2-1లోని ప్రస్తుత సబ్ డివిజన్‌లోని నవలాకుల గార్డెన్స్, 410 అంకణములు మరియు 36 చ.అ.ల భూమి సరిహద్దులు: **తూర్పు:** M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్, **దక్షిణం:** కొంత విస్తీర్ణం శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ భూమి మరియు కొంత విస్తీర్ణం జి. కృష్ణయ్య నాయుడు మరియు ఇతరుల భూమి, **పశ్చిమం:** యనమల వెంకయ్య మరియు ఇతరులచే విక్రయించబడిన భూమి, **ఉత్తరం:** గుడి (టెంపుల్).

రిజర్వు ధర : రూ. 20,21,64,850/-; బయానా: రూ. 2,02,16,485/-; బిడ్ పెంపుదల: 5,00,000/-

ఆస్తి నం.2 : టైటిల్ డీడ్ నం.1498/2010 తేది: 31-03-2010, 2015/2010 తేది: 22-04-2010, M/s. శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, నవలాకుల గార్డెన్స్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, ఈ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ స్థలంలో సర్వే నం.లు 228/1, 228/2 లోని ప్రస్తుత సబ్ డివిజన్‌లోని సర్వే నం. 228/2-1, 218/2, 223/2B లో 151 అంకణములు మరియు 13 చ.అ.లు లేదా 1209.444 చ.గ.ల లోని నవలాకుల గార్డెన్స్. సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** మైపాడు రోడ్, **పశ్చిమం:** జి. కృష్ణయ్య నాయుడుకు చెందిన భూమి, **ఉత్తరం:** సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్.

రిజర్వు ధర : రూ. 2,98,54,550/-; బయానా: రూ. 29,85,455/-; బిడ్ పెంపుదల: 1,00,000/-

ఆస్తి నం.3 : టైటిల్ డీడ్ నం.2907/2015 తేది: 18-06-2015, M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి.
M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల తోట గ్రామ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, సర్వే నం. 167-2లో ఎ.1.08 సెంట్లు, సర్వే నం. 229-2లో ఎ.1.02 సెంట్లు, సర్వే నం. 230-A1 లో ఎ.2.34 సెంట్లు భూమి, మొత్తం ఎ. 4.44 సెంట్ల భూమి అందులో ఎ.0.89 సెంట్లు లేదా 0.360 హెక్టార్ల భూమి. సరిహద్దులు: **తూర్పు:** పిడూరు శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** కిన్నెర ప్రసాద్ భూమి, **పశ్చిమం:** డొంక, **ఉత్తరం:** మహ్మద్ నూర్జహాన్ బేగంచే విక్రయించబడిన భూమి.

రిజర్వు ధర : రూ. 4,94,30,050/-; బయానా: రూ. 49,43,005/-; బిడ్ పెంపుదల: 5,00,000/-

ఆస్తి నం.4 : టైటిల్ డీడ్ నం.1500/2010 తేది: 31-03-2010, డాక్యుమెంట్ ప్రకారం శ్రీ వడ్డమూడి గోపాల్ నాయుడు, శ్రీ వడ్డమూడి వెంకటేశ్వర రావు యొక్క భూమి.
శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి కృష్ణ సాయి రైస్ మిల్ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, నవలాకుల తోటలు ఏరియా, సర్వే నం. 223/2D లో ఎ.7.17 సెంట్లు అందులో ఎ.1.00 సెంట్ల భూమి అందులో తూర్పు వైపు ఎ.0.51 సెంట్లు లేదా 2468.4 చ.గ.ల స్థలం సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్, **పశ్చిమం:** అవుల వెంకయ్య భూమి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** అవుల మీరయ్య భూమి.

రిజర్వు ధర : రూ. 2,83,24,550/-; బయానా: రూ. 28,32,455/-; బిడ్ పెంపుదల: 1,00,000/-

ఆస్తి నం.5 : టైటిల్ డీడ్ నం.1501/2010 తేది: 31-03-2010, డాక్యుమెంట్ ప్రకారం శ్రీ వడ్డమూడి గోపాల్ నాయుడు, శ్రీ వడ్డమూడి వెంకటేశ్వర రావు యొక్క భూమి.
శ్రీ వి.గోపాల్ నాయుడు మరియు శ్రీ వి. వెంకటేశ్వర రావు పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, నవలాకుల గార్డెన్స్. సర్వే నం. 223/2, 228/2 అది సర్వే నం. 228/2-1గా సబ్ డివిజన్ చేయబడింది అందులో ఎ.0.75 సెంట్లు అందులో 15 అంకణములు లేదా 100.335 చ.మీ.ల ఖాళీ భూమి, 648 చ.అ.ల ACC రూఫ్‌తో సహా. సరిహద్దులు: **తూర్పు:** అంబేద్కర్ నగర్ రోడ్, **దక్షిణం:** వరలక్ష్మి ఇల్లు, **పశ్చిమం:** సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్ సైట్, **ఉత్తరం:** అంబేద్కర్ నగర్ రోడ్ కొంత విస్తీర్ణం మరియు కొంత విస్తీర్ణం వి. గోపాల్ నాయుడు మరియు ఇతరుల సైట్.

రిజర్వు ధర : రూ. 14,75,600/-; బయానా: రూ. 1,47,560/-; బిడ్ పెంపుదల: 25,000/-

ఆస్తి నం.6 : టైటిల్ డీడ్ నం.3090/2015 తేది: 29-06-2015, శ్రీ వడ్డమూడి గోపాల్ నాయుడు మరియు వడ్డమూడి సురేఖ యొక్క భూమి.
[illegible]

రిజర్వు ధర : రూ. 4,44,31,200/-; బయానా: రూ. 44,43,120/-; బిడ్ పెంపుదల: 5,00,000/-

ఆస్తి నం.7 : టైటిల్ డీడ్ నం.: 2285/2013 తేది: 22-05-2013, 2286/2013, తేది: 22-05-2013, డాక్యుమెంట్ ప్రకారం ...
[illegible]

రిజర్వు ధర : రూ. 68,40,000/-; బయానా: రూ. 6,84,000/-; బిడ్ పెంపుదల: 50,000/-

ఆస్తి నం.8 : టైటిల్ డీడ్ నం.: 313/1981 తేది: 31-01-1981, GPA డీడ్ నం.: 2303/2018 తేది: 07-03-2018 డాక్యుమెంట్ ప్రకారం ...
[illegible]

రిజర్వు ధర : రూ. 1,25,39,200/-; బయానా: రూ. 12,53,920/-; బిడ్ పెంపుదల: 1,00,000/-

ఆస్తి నం.9 : టైటిల్ డీడ్ నం.3155/2015 తేది: 02-07-2015, శ్రీ వడ్డమూడి వెంకటేశ్వర రావు మరియు వడ్డమూడి పూర్ణిమ యొక్క భూమి.
శ్రీ వడ్డమూడి వెంకటేశ్వర రావు మరియు వడ్డమూడి పూర్ణిమ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల తోట గ్రామ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, సర్వే నం. 167-2లో ఎ.1.08 సెంట్లు, సర్వే నం. 229-2లో ఎ.1.02 సెంట్లు, సర్వే నం. 230-A1 లో ఎ.2.34 సెంట్లు భూమి, మొత్తం ఎ. 4.44 సెంట్ల భూమి అందులో ఎ.1.78 సెంట్లు అందులో ఉత్తరం వైపు ఎ.0.89 సెంట్లు లేదా 0.360 హెక్టార్ల భూమి. సరిహద్దులు: **తూర్పు:** పిడూరు శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** వడ్డమూడి గోపాల్ నాయుడు మరియు వడ్డమూడి సురేఖ యొక్క భూమి, **పశ్చిమం:** డొంక, **ఉత్తరం:** M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి.

రిజర్వు ధర : రూ. 4,94,30,050/-; బయానా: రూ. 49,43,005/-; బిడ్ పెంపుదల: 5,00,000/-

ఆస్తి నం. 01 నుండి ఆస్తి నం.9, 1 M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, 2. M/s. శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ యొక్క సెక్యూరిటీ లయబిలిటీల నిమిత్తం తనఖా కూడా పెట్టబడినవి.

చరాస్తుల షెడ్యూలు

1. రుణగ్రహీతల పేరు : మెసర్స్ శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడి బాయిలింగ్ ఇండస్ట్రీస్ మరియు 1) శ్రీ వడ్డమూడి గోపాల్ నాయుడు, 2) శ్రీ వడ్డమూడి వెంకటేశ్వరరావు, 3) శ్రీమతి వడ్డమూడి సురేఖ, 4) శ్రీమతి వడ్డమూడి పూర్ణిమ, 5) శ్రీమతి మాదాల లావణ్య, 6) శ్రీమతి వడ్డమూడి ప్రవీణ మరియు 7) శ్రీమతి బొల్లినేని సునీత చెల్లించవలసిన బకాయి మొత్తం: 30.04.2023 నాటికి రూ. 21,98,86,062.41 (ఇరవై ఒక్క కోట్ల తొంభై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల అరవై రెండు రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే) ప్లస్ వ్యయాలు మరియు ఇతర అనుషంగిక ఖర్చులు.
ఆస్తి : తాకట్టు పెట్టిన చరాస్తులు - మెసర్స్ శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడి బాయిలింగ్ ఇండస్ట్రీస్‌కు చెంది ఉండి, నెల్లూరు, మైపాడు రోడ్డు, నవలక్ గార్డెన్స్, సర్వే నం.226/2లోని ప్లాంట్ అండ్ మెషినరీ మొ။వి.

రిజర్వు ధర : రూ. 90,00,000/-; బయానా: రూ. 9,00,000/-; బిడ్ పెంపుదల: 1,00,000/-

2. రుణగ్రహీతల పేరు : మెసర్స్ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ మరియు 1) శ్రీ వడ్డమూడి గోపాల్ నాయుడు, 2) శ్రీ వడ్డమూడి వెంకటేశ్వరరావు, 3) శ్రీమతి వడ్డమూడి సురేఖ, 4) శ్రీమతి వడ్డమూడి పూర్ణిమ, 5) శ్రీమతి మాదాల లావణ్య, 6) శ్రీమతి వడ్డమూడి ప్రవీణ మరియు 7) శ్రీమతి బొల్లినేని సునీత చెల్లించవలసిన బకాయి మొత్తం: 30.04.2023 నాటికి రూ. 24,41,68,618.28 (ఇరవై నాలుగు కోట్ల నలభై ఒక్క లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ వ్యయాలు మరియు ఇతర అనుషంగిక ఖర్చులు.
ఆస్తి : తాకట్టు పెట్టిన చరాస్తులు - మెసర్స్ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్‌కు చెంది ఉండి, నెల్లూరు, మైపాడు రోడ్డు, నవలక్ గార్డెన్స్, సర్వే నం.226/2లోని ప్లాంట్ అండ్ మెషినరీ మొ။వి.

రిజర్వు ధర : రూ. 1,26,00,000/-; బయానా: రూ. 12,60,000/-; బిడ్ పెంపుదల: 1,00,000/-

3. రుణగ్రహీతల పేరు : మెసర్స్ శ్రీ సౌభాగ్య లక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ మరియు 1) శ్రీ వడ్డమూడి గోపాల్ నాయుడు, 2) శ్రీ వడ్డమూడి వెంకటేశ్వరరావు, 3) శ్రీమతి వడ్డమూడి సురేఖ, 4) శ్రీమతి వడ్డమూడి పూర్ణిమ, 5) శ్రీమతి మాదాల లావణ్య, 6) శ్రీమతి వడ్డమూడి ప్రవీణ మరియు 7) శ్రీమతి బొల్లినేని సునీత చెల్లించవలసిన బకాయి మొత్తం: 30.04.2023 నాటికి రూ. 28,18,52,951.64 (ఇరవై ఎనిమిది కోట్ల పద్దెనిమిది లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) ప్లస్ వ్యయాలు మరియు ఇతర అనుషంగిక ఖర్చులు.
ఆస్తి : తాకట్టు పెట్టిన చరాస్తులు - మెసర్స్ శ్రీ సౌభాగ్య లక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్‌కు చెంది ఉండి, నెల్లూరు, మైపాడు రోడ్డు, నవలక్ గార్డెన్స్, సర్వే నం.226/2లోని ప్లాంట్ అండ్ మెషినరీ మొ။వి.

రిజర్వు ధర : రూ. 1,74,00,000/-; బయానా: రూ. 17,40,000/-; బిడ్ పెంపుదల: 1,00,000/-

ఇ-వేలం తేది: 26 మే, 2023, సమయం: ఉ.11.00 గం. నుండి మ.03.00 గం. వరకు ముగిసేంత వరకు ప్రతి బిడ్ కొరకు 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

రుణ బకాయి మొత్తం: అన్ని 3 యూనిట్ల కోసం రూ. 74,59,07,632.33 (డెబ్బై నాలుగు కోట్ల యాభై తొమ్మిది లక్షల ఏడు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే) + NPA తేది నుండి వడ్డీ మరియు ఇతర అనుషంగిక ఖర్చులు.

గమనిక: 1) బ్యాంక్ ఆస్తి యొక్క భౌతిక స్వాధీనతను చేపట్టింది. 2) గ్రామపంచాయతీ పన్నులు/ మున్సిపల్ పన్నులు/ ఆస్తి పన్నులు/ వాటర్ ట్యాక్సెస్/ విద్యుత్ బిల్లు/ ఏదైనా ఇతర చట్టబద్ధమైన బకాయిలను గెలుపొందిన బిడ్డరు భరించాలి. 3) గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తంపైన వర్తించు విధంగా GST (18% వంతున) మరియు TCS (1%) కూడా చెల్లించాలి. 4) యూనిట్ నుండి ప్లాంట్ అండ్ మెషినరీ కూలగొట్టే/ తొలగించే ఖర్చును గెలుపొందిన బిడ్డరు మాత్రమే భరించాలి. 5) గెలుపొందిన బిడ్డరు అమ్మకం సర్టిఫికెట్ జారీ చేసిన తేదీ నుండి 30 రోజులలోగా యూనిట్ నుండి ప్లాంట్ అండ్ మెషినరీ తీసుకువెళ్ళాలి/ తొలగించాలి. 6) కాగోరు కొనుగోలుదారులు బిడ్లు దాఖలు చేసే ముందు పైన తెలిపిన విషయంలో తమ స్వంత విచారణలను జరుపుకోవలసిందిగా సూచించడమైనది. 7) తనిఖీ మరియు ఏవైనా స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు బ్యాంక్ అధికారులు **MA అలీమ్, చీఫ్ మేనేజర్, మొబైల్ నం.8309245464 లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ హరినాథ్ రెడ్డి, మొబైల్ నం.9849189726**ను సంప్రదించవచ్చును.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: **https://bank.sbi/ www.sbi.co.in** మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్ పోర్టల్ **https://www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp** లో కూడా ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయవలెను.

తేది: 08.05.2023, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'స్పందన' అర్జీలను పరిష్కరించండి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎం.హరినారాయణన్



బాధితురాలి సమస్య వింటున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): 'స్పందన' కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌తో కలిసి కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు దివ్యాంగుల పెన్షన్‌ను పెంచాలని కలెక్టర్‌కు విన్నవించారు. జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలంటూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌కుమార్, నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కాలం బుజ్జిరెడ్డి తదితరులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. మాజీ సైనికుల కోటాలో మంజూరైన భూమికి సంబంధించి ఉత్తర్వులు పంపాలని తహసీల్దార్ కృష్ణప్రసాద్‌కు జేసీ, డీఆర్‌ఓ చెప్పినా పట్టించుకోవడం లేదని పొదలకూరు మండలం మరుపూరుకు చెందిన ఆదిలక్ష్మి కలెక్టర్‌కు విన్నవించారు. అనంతసాగరానికి చెందిన భారతి పొదుపు గ్రూపు సభ్యులు గ్రామానికి చెందిన వీఓఏ హసీనా తీర్మానాల సంతకాలని చెప్పి సంతకాలు చేయించుకుని రూ.7.5 లక్షలు సంఘం పేరుతో రుణం తీసుకుందని, ఎన్నిసార్లు అడిగినా సక్రమంగా సమాధానం చెప్పడం లేదని, అక్రమాలకు పాల్పడిన ఆమెపై చర్యలు చేపట్టాలని అధ్యక్షురాలు షేక్ సాదుకా శియా, కార్యదర్శి అమీనాబీ, సభ్యులు అబీదా, బీబీజాన్, జమాల్‌బీ, హబీబ్ తదితరులు కోరారు.

చట్ట పరిధిలో చర్యలు తీసుకోండి

- ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి



వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(క్రైమ్): 'స్పందన' కార్యక్రమంలో బాధితులు అందజేసిన అర్జీలను పరిశీలించిన ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆయా ప్రాంత పోలీసు అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో చర్యలు తీసుకుని అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక - స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి 92 మంది అర్జీదారులు తమ సమస్యలపై వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆలుమగల విషయంలో పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కేసులు కట్టరాదని, వీలైనంత మేరకు కౌన్సిలింగ్‌తో సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులను వేధించే పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్ రుణాలకు వీలైనంత దూరంగా ఉండాలని, ఉద్యోగాల పేరిట మోసాలు అధికమవుతున్న క్రమంలో ఈ తరహా మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొడవలూరు మండలం లేగుంటపాడుకు చెందిన సురేష్ గత కొంతకాలంగా తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, తనపై హత్యాయత్నం కూడా చేశాడని, అతని నుంచి తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని బాధితురాలు చెంచులక్ష్మి కోరడంతో ఎస్పీని కోరడంతో తగిన చర్యలు తీసుకోవాలని నెల్లూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. సీతారామపురం మండలానికి చెందిన రత్నం తన కుమారుడికి తిరుపతి పాస్‌పోర్ట్ ఆఫీస్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అందుకు రూ.5 లక్షలు అవుతుందని చెప్పాడని, తొలుత రూ.4 లక్షలు చేతికి ఇచ్చి మిగిలిన డబ్బులు ఫోన్‌పే చేశానని, ఉద్యోగం ఇప్పించకపోగా సమాధానం చెప్పడం లేదని అదే మండలానికి చెందిన పుల్లయ్య ఎస్పీ ఎదుట వాపోయాడు. స్పందించిన ఎస్పీ ఉదయగిరి సీఐ గిరిబాబుతో ఫోన్‌లో మాట్లాడి విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు డి.హిమవతి, ప్రసాద్, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

బల్కర్ కింద నలిగి ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ దుర్మరణం



బల్కర్ కింద నలిగిన ఢిల్లీశ్వరరావు మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

ముత్తుకూరు: మండలంలోని నేలటూరులో శ్రీదామోదరం సంజీవయ్య ఏపీజెన్‌కో ప్రాజెక్ట్‌లో సోమవారం ఓ బల్కర్ కింద పడి ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ మృతిచెందాడు. కృష్ణపట్నం ఎస్సై అంజిరెడ్డి కథనం ప్రకారం.. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ మాల్యాద్రి బైక్ నడుపుతుండగా, కానిస్టేబుల్ యర్నాగొల ఢిల్లీశ్వరరావు(43) బైక్‌పై వెనుక కూర్చుని ప్రాజెక్ట్‌లో డ్యూటీకి బయలుదేరారు. ప్రాజెక్ట్ లోపల 2వ దశ యూనిట్ యాష్ హ్యాండ్లింగ్ పాయింట్ వద్ద వీరికి ముందు ఒక బూడిద బల్కర్ ప్రయాణిస్తోంది. దీనిని దాటుకొని వెళ్లే క్రమంలో వీరు ఎడమవైపు బైక్ నడిపారు. హఠాత్తుగా బల్కర్ కూడా ఎలాంటి సిగ్నల్ లేకుండా ఎడమవైపు తిరిగే సరికి బైక్ బల్కర్ కింద పడిపోయింది. బైక్ నడుపుతున్న మాల్యాద్రి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఢిల్లీశ్వరరావు మాత్రం బల్కర్ చక్రం కింద నలిగి అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన మాల్యాద్రిని చికిత్సనిమిత్తం నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కృష్ణపట్నం సీఐ వేమారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లైంగికదాడి యత్నం కేసులో ఇద్దరి అరెస్ట్




నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ గిరిబాబు

ఉదయగిరి: లైంగికదాడి యత్నం కేసులో ఇద్దరు ఆటోడ్రైవర్లను ఆదివారం అరెస్ట్ చేసి సోమవారం కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ గిరిబాబు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన నిందింతుల వివరాలను వెల్లడించారు. ఈ నెల 4వ తేదీన దాసరపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత అనారోగ్యంతో నెల్లూరుకు వెళ్లి చికిత్స చేయించుకొని రాత్రి 10 గంటలకు ఉదయగిరి బస్టాండ్‌కు చేరుకుంది. ఆ సమయంలో అక్కడే ఉన్న ఓ ఆటోను బాడుగకు మాట్లాడుకుని స్వగ్రామానికి బయలుదేరింది. ఆటోడ్రైవర్లు సయ్యద్ రహీం, షేక్ ఖాన్‌సా మార్గమధ్యంలో జామాయిల్ తోటలోకి ఆటోను మళ్లించి ఆమెపై లైంగికదాడికి ప్రయత్నించారు. ఈ ఘటనను వివాహిత తీవ్రంగా ప్రతిఘటించి పెద్దగా కేకలు వేస్తూ రోడ్డుపైకి పరుగెత్తింది. దీంతో నిందితులు భయపడి ఆటోతో సహా పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేశారు. ఆదివారం సాయంత్రం గండిపాళెం రోడ్డు మార్గంలో నిందితులు సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు ఆటోతో సహా వారిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. సీఐ వెంట ఎస్సై ఎస్.ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన ధాన్యం

వెంకటాచలం: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో 50 పుట్ల ధాన్యం మంటల్లో కాలిపోయిన ఘటన మండలంలోని గుడ్లూరువారిపాళెంలో సోమవారం సాయంత్రం జరిగింది. గ్రామానికి చెందిన పి.వెంకటేశ్వర్లు ఆరుబయట 50 పుట్ల ధాన్యాన్ని రాసిగా పోసి పట్టలతో కప్పి ఉంచాడు. ధాన్యం రాసికి పైన ఉన్న విద్యుత్ తీగల్లో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగి ధాన్యం రాసికి వ్యాపించాయి. స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సమీపంలోని ఇళ్లకు మంటలు అంటుకోకుండా ఆర్పివేశారు. ఈ ప్రమాదం వల్ల భారీగా నష్టపోయానని బాధిత రైతు వెంకటేశ్వర్లు వాపోయాడు.



మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నిస్తున్న స్థానికులు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 138
లేయర్ (లైవ్)	: 90
బ్రాయిలర్ చికెన్	: 238
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 264
లేయర్ చికెన్	: 153

సేవకు ప్రతిరూపం రెడ్‌క్రాస్



ర్యాలీలో పాల్గొన్న సభ్యులు తదితరులు

నెల్లూరు(అర్బన్): రెడ్‌క్రాస్ సంస్థ సేవకు ప్రతిరూపమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా కమిటీ కోశాధికారి సురేష్‌కుమార్‌జైన్ అన్నారు. హెన్రీ డ్యునాట్ జయంతిని పురస్కరించుకుని జరుగుతున్న ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని ఆ సంస్థ సభ్యులు నెల్లూరులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వీఆర్సీ గ్రౌండ్ నుంచి రెడ్‌క్రాస్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అక్కడ రెడ్‌క్రాస్ స్థాపనకు కారణమైన హెన్రీడ్యునాట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొదలకూరు రోడ్డులోని రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆస్పత్రి వద్ద ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. అక్కడి రోగులు, వారి బంధువులకు 100 మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ నెల్లూరులో రెడ్‌క్రాస్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రెడ్‌క్రాస్ సంస్థలో సభ్యులుగా చేరి ప్రజలకు సేవ చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంసీ మెంబర్లు దాసరి రాజేంద్రప్రసాద్, సురేష్, గునుపాటి ప్రసాద్‌రెడ్డి, రెడ్‌క్రాస్ అనుబంధ శాఖల కన్వీనర్లు ఎంవీ సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, డాక్టర్ వేణు, అజయ్‌బాబు, కేన్సర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు నిమ్మధరలు (కిలో)



పెద్దవి	: రూ.72
సన్నవి	: రూ.45
పండ్లు	: రూ.25